అకులన్నియు ద్రుంచి అన్ని కొమ్మలను॥ చండాడిసౌధములు దండిగా వీకేసి। వేశ్యతో [illegible] వెతికి పెరికేసి॥ పువ్వులన్నియు బట్టి బొత్తిగా గాల్పేసి। తరువులన్నియుబట్టి ధరపైనికూల్చి॥ ప్రళయవాయువవలెను బ్రహ్మాండమదరంగ। పర్వతాగ్రంబులను పట్టి వేగమున॥ వాడిగా విలసిల్లు వజ్రాయుధమువలెను। ద్రుంచి నేలను గూల్చి ధృతులుమీరంగ॥ మదపు ఏనుగవలెను మట్టి కొలనుల నెల్ల। ఆరామముల నెల్ల జారగా బెరికి॥ అతిదారుణముగాను అంజనీతనయుండు। సంచరింపుచునున్న సమయంబులోను॥ శుకములును పికములును బకములును శారికలు। కోలాహలధ్వనులు గొల్లుగా జేయ॥ భల్లూకములు పులులు పందులును సింగములు। అతిభీకరముగాను అరచుచుండంగ॥ వినిలంకలోనున్న దనుజులందరుమిగుల। తత్తరమొందుచును త్వరగ పరుగిడుచు। వచ్చుచుండ గహనుమ హెచ్చుగానీక్షించె। అతిభీకరముగాను అన్ని దిక్కులును పిక్కటిలుచుండంగ పక్కవస్త్రాదైన। మారుతాతనయుండు ధీరుడై చెలగి॥ జోరణాస్త్రంథమును తొడుచు నెబకోయి। [illegible]లిద్దియుండగనం

నెలతభూపుత్రి॥ దాపునని దించుచనుజకాంతలు వేగ। తనులుగిరులును
విరిగి ధరపైనిబడిన॥ చవ్వుళ్ళుమృగముల నందళ్ళుపక్షుల। ధ్వనులుగినుచు
నులేచి నెత్తురమునొందె॥ సీతనువీక్షించి చిటపటలాడుచును। పెక్కుమా
టలునీతో పలుచున్నట్టి॥ మర్కటంబెవ్వాడు మావనములన్నిటిని। పెరికి
వేయుదొడంగె పెంకితనమాననుు॥ అని రాక్షసస్త్రీలు ఆమెతో బలుకంగ॥
వారితోమతసీత తిరుగాబలికె॥ దానవులందరును పూనిమాయలుపన్ని
హింసించుటకునన్ను యీవిధముగాను॥ ఆరాటములు కొట్టి పోవుచున్నా
రు। దానవమాయలను నేగెరిలియుగలన॥ మీమాయలన్నియును మీకు
తెలియగవలెను। పాములకాళ్ళు యాపాములేయెరుగు॥ ఆమాటలాలించి
యాదానవాంగనలు। కొందరుభయముచే గొబ్బునజనిరి॥ మరికొంతర
చోటమగువజానకివద్ద। కాపులుగానుండ గడమకొందరును॥ పరువారి

వనము పెరుకుతున్నట్లు రావణునికి జెప్పుట.

రావణును భయముచేవణకంగ। పలికిచందమున భయంభ్రములను॥
అసురనాథావినుము అమరేంద్రమానియో। ఘనపతిదూతయో దశరథు
నిసుతుని। ఆజ్ఞచేజానకిని అన్వేషణముజేయ। వచ్చినదూతయో హెచ్చు
గానొక్క॥ వానరుండరుదెంచి జానకితోమతిని। ప్రియవాక్యములుకొన్ని
ప్రీతితోబలికె॥ ఉగ్రరూపముదాల్చి యుత్సాహములుమీర। వనమెల్ల పె
రికేసి జనకతనయున్న॥ చెట్టుమాత్రంబు ముట్టుకొనకనువాడు। కాలా
గ్నిరుద్రుడై గర్జిలుచున్నాడు॥ వానరుండెవ్వడని జానకినిమేమడుగ। తన
కు తెలియదటంచు కినుకచేబలికె।గనుకనావానరుడు జనకతనయనువెదు
క। రాముని యాజ్ఞచే రయముతోమతను॥ దూతగానిచ్చటకు భీతిలేకను
వచ్చె। దండించుటమెప్పి తగినశిక్షనిరి॥వినిరావణాబ్రహ్మ విస్మయంబును
పొంది। కనులనిప్పులురాల కడుకోపగించి॥ వేగనెనుబదివేల పేరరక్కసు
తతుల। బంపగావారంత పట్టుదలగాను॥ శూలముద్గరపరిఘ భీలంబులైయు
న్న। ఖరచక్రతోమర ఘనబిండివాల॥ మాదిగాగలదివ్య ఆయుధంబులు
బట్టి।అతిభయంకరమైన గతులనరుదెంచి॥మిడతలనలములోన బడురీతిదా
నవులు। ఆంజనేయుని కెదుట రంజనగనిలిచి॥ వుడుమియునాశనము గడగ
డనువణకంగ। ఆయుధంబుదిప్పి అంగలార్చగను॥ వాలమునహనుమంతు
వడిగతాబెంచుచును। మర్కటులుతెగిరాల చోద్యముగదిప్పి।భీకరంబుగపె

వనములో హనుమంతు గడబిడ.

వ్ర యాకారమును దాల్చి। రణగుణధ్వని జేయు లంకయావత్తు। గడగడవణ
కంగ కడుభీతి నొందుచును। గల్లడిల్లి రిమ్మగుల దనుజులందరును॥ ఆర్భటములు విన
గానే ఆకాశమున బారు। పక్షులన్నియు నేల బడి మృతులనొందె॥ కర్ణపుట
ములు పగిలె గగనంబు పైనుంచి। చుక్కలు తెగిరాలె దిక్కులన్నియును॥ పి
క్కటిల్లు చువణాకె భీతి పాటిలంగ। పంతము నిటు బలికె పవనతనయుండు॥
దశరథనందనులు దనరు సుగ్రీవుండు। నన్ను బంపగినస్త్రి నన్ను తులు మీర
నేను రాముని దూత వానర నాయకుడ। నా పేరు హనుమంతు పయముగా విను
డు॥ శత్రుసంహారుండ చక్కగా వినరయ్య। నాతోటి యుద్ధమునకు భీతిలేకొస్తే॥
కోటి రావణులైన గోళ్ళతో మీటెంది। పట్టి కేచం పెదను గిట్టిగా వినుము॥ లంకా
వమూలంబు రాళ్ళవర్షము చేత్తుముంచేసియా పిదప ము దిముతోడు తన॥ లం
కాపురంబెల్ల శంక లేకను గాల్చి। అసురులందరు మిగుల అద్భుతంబొంది॥
జూచుచునుండంగ సుదతి సీతకు మొక్కి। వార్ధి దిలంఘించి వడిగ జను
తేర॥ రామచంద్రుని కడకు రయముతోడుంతి బోదు। వినుడు రక్కసులార వి
క్రమము నాదు॥ అవగానె రక్కసులు అతికోపమును బొంది। ఆయుధంబుల
తోను హనుమంతుడాయ॥ వీక్షించి హనుమంతు విపరీతకోపమున। తోరణ
స్తంభమును తీరుగా బెరికి॥ రక్కసులనందరిని తుక్కుడలగొట్టుమను। పి
ప్పటునింగికని పీప్రితోడుతను॥ పన్నగము చేనున్న పక్షిరాజము భంగి। కర
మున స్తంభంబు గ్రాలుచుండంగ॥ అంతరిక్షము కెగసి ఫాడి గెంతుచునుం
డ। కొందరు రాక్షసులు పొందియుద్ధ్యతము॥ జూచుచునుండంగ జూడను
చుకొందరు। శూలములు మొదలైన చోద్యఖడ్గములు॥ పట్టుకొని బరువారి
కొట్టనాగుచునుండ। ఇంద్రిడసురులు మున్ను ఈప్సిత ముదీర। వజ్రాయుధ
ముతోటి వడిగ దంపిన రీతి। బరిమార్చియందరిని పరమహర్షమున॥ దనుజులారా
వినుడు ఘనబలులు మీరెను। ఎందరుండినగాని సందియము లేక॥ వీరసుగ్రీ
వుండు విపుల సైన్యముతోడ। రాబోవుచున్నాడు లంకమీకేడ॥ రావణుం
డింకేడ రాక్షసులింకేడ। చేటుగాలము గూడె నేటికి మీకు॥ అనిబలుకు
చుండంగ విని రాక్షససేన। దిగ్భ్రమచె కొందరును దిక్కులకు బారె॥ కొంద
రు బెగులొంది తొందరబడుచుండ। కొంద రేమనకుండ కూర్చొనియుండ॥

రావణుడు వనమునకు జంబుమాలి నంపుట.

కొందరు రక్కసులు గోల పెట్టుచు బోయి। దశకంధరునితోడ విశదంబుగాను॥

వృత్తాంతమంతయును వివరించి దెలుపంగ। అధిక కోపమునొంది అసురేశ్వరుండు। ప్రముఖబలుండైన ప్రహస్తపుత్రుండు। జంబుమాలినిబిలచి భండకోపమున॥ అతివేగముననీవు అరుదెంచినానరుని బలిమాల్చితేగాని తిరిగి రావలదు॥ అనిరావణుండు బలుక ఆదనుజవీరుండు, బాణములు చేబూని పైనమ్మిబోయి॥ పవనతనయునిజూసి పదిబాణములు బూని, రెండు చేతులతోనుచండతేజమున, వదలగాహనుమంతు వదనమెరగబారె। మిగుదెబ్బలచేత మిగులనొవ్వంగ॥ అధికకోపమునొంది ఆంజనేయుండు। కొండయొక్కటి పెరికి దండిగావిసర॥ దానవుండదిజూచి తన బాణముల చేత। చూర్ణంబుగావించె చోద్యంబుగాను॥ ఆంజనేయుండపుడు ఆ చెంతనున్నట్టి సాలవృక్షంబొకటి చక్కగాపెరికి విసరగా దానవుడు వెనవాలు బాణముల ద్రుంచెనాశ్చర్యమును తీవ్రగతితోడ॥ ఆపిదప దానవుడు అధికకోపముతోడ, శిరముపై నొకశరము చిత్రంబుగాను॥ పదిశరంబులతోను హృదయభాగమునందు, ఐదుశరములతోను అతివింతగాను। భుజములపైనపుడు పూర్తిగాగొట్టంగ। అతికోపమునుబొంది ఆంజనేయుండు॥ కాలాంతకునివలెను తూలుమును దానవునిపై పర్వతము చేగొట్టి పట్టువలగాను॥ శిరముకంఠమును మరియు చేతులును బాణములు అశ్వంబులును రథము అంతలోపలను॥ చూర్ణంబుగా

జంబుమాలియొక్క కొమాళ్ళను బంపుట.

వింప చోద్యంబునొందుచును మిగిలినరక్కసులు భాగులు చుచుబోయి॥ వృత్తాంతమంతయును వివరించి దెలుపంగ, అతికోపమొందుచును అసురనాథుండు॥ ఎలమి కోదుత మంత్రి ఏడుగురుపుత్రులను। పంపగా వారపుడు పైనంబులగుచు॥ కమనీయ్యగణిఖచిత కాంచన బాణములు। చక్రములు రక్కస చయములను వెంట॥ దీసుకొని గంభీర దివ్యబలములతోడ, హనుమంతు పైదాసి హద్దురేకుండ॥ బాణవర్షంబులను తాగించగా కురియింప, వీరహనుమంతుండు ధీరుడై నిలచి॥ దానవుల బాణములు తప్పించుకొని వేగ। సైన్యమందరిబట్టి చక్కగా కొట్టి॥ ముష్టిఘాతముల చేత మోదుచును కొందరిని। హస్తములకొందరిని హతముగావించి॥ భుజదండముల చేత బొత్తిగా కొందరిని చండాడి చండాడి కొండలను బాది॥ గోళ్ళచేతను జీరి కొందరిని తెగటార్చి గుర్రములు రథములను గుండగావించి॥ చిత్రయుద్ధము చేసి చిందులనుగావించి। దానవులనందరిని తగిలి పెనుమంట। బగిమాల్చి హనుమంతుం భాసిల్లుచుండంగ। హతశేషులై యున్న అసురులతివేగ। [illegible]

ని వాలికిఁ జెనకుఁ జేరి। వార్తలు దెలుపంగ భయమునొందుచును॥ విభీషణవి
రూపాక్ష భానకర్ణ యుపాశ॥ దుర్ధరముఖులైన దొడ్డబలులైన॥ సేనాధిప
తులను సత్వరము బిలపించి। వారితో డుతబలికె తీరుగా నటుల॥ మున్నువాలి
జాంబవుడు ఘనుడు సుగ్రీవుండు। అంగదుడు మొదలైన అధికబలులైన॥ క
పిరాజశేఖరులు గలరు నే నెరుగుదును। గాని యేలోకమున గలరె యిటువం

హనుమంతుని బలమునకు రావణుడు బెగడుట.

ద॥ వాయుసుతుఁ బలంబు అధికమౌ పౌరుషము। గలిగిన మర్కటము కడు వింత
యగునె॥ వానికెనీకవికి వీరబలవిక్రమము। కామరూపమునదియు గ
గనతలమందు। సంచారమును దిగుల సంచితోత్సాహంబు। గలవృద్ధిలం
బగును ఘనులార వినుడు॥ ఇదిగాక సంద్రమును యుగ్గ్రవాసరింప। తపము
చరింపు మును తెచ్చిలము వలన॥ కల్పించియున్నట్టి కడుభయంకరమైన। భూ
తమిది కాబోలు భూతేమి జేసా॥ లేక సురలున మునులు కాకిలను బొంగు
చును। నన్ను సాధించుటకు నన్నుగా నిపుడు। కల్పించియున్నట్టి ఘనతీక
రాకృతులు। నరిల మిన్నట్టి వనచరుండే మొ॥ కాక జో తేపిను నాకాధిప
తినాకు। నోడిబంపినవాడో కీడు సేయుటకు॥ అందుకు నాకేమి అనుమాన
మిక లేదు। వనచరుడు బట్టుకొని ఘనులార తెండి॥ అమరేంద్రుడైనాను అగ
జాలడు మీకు। వినరీని మీరు వానరుడుగాను॥ ఎంచకుడగ వేగ మంచి
యుద్ధము చేసి। ఘన సేర్పుతో బూరు పవచరుని బట్టి॥ తెమ్మని బలుకంగి న
మ్మంపు చినంటి। మంచిదని బలుకు మను మహిమలలరంగ॥ గిధములును
గజములును రంగైన గుర్రములు। అధిక బలులైయున్న అనుపైన్యములు॥
ఘంటలకేతనాలుగి దక్షిండిపాలంబు। చక్రంబు మేలైన సాయకంబులు
ను॥ వెలనుడిసికొని వేగంబు జనుచు। భానుచందమున భాసిల్లుచుండి॥
తోరణాంతమునందు తీరుగానున్నట్టి। మారుతాత్మజుని వారు వీక్షించి॥
దిక్కులన్నియు మిణుగుల పిక్కటిలు చందమున॥ వనచరునిపై బాణ వర్షము
గురియ॥ అంజనీతనయుండు అధిక రోషముండు బట్టు। చంచలంగున దాటి
నింగిపై కెగసి॥ దర్ధురుండగు నాడు దూతంబుగా లేచి। అంబరము పై కెగసి
హనుమంతు గలసి॥ యోగ యుద్ధము సేయ కోపించి హనుమంతు। ప్రాణితా
ప్రౌక్కటిని పూర్తిగా తిన్న॥ మారుగొట్టగి వాడు నేలబడి మృతినొంద। యూ

దుర్ధరయుపాక్షాదులు జచ్చుట.

పాతాళుడును విరూపాక్షులు భయములును। నింగికి సిబరు వార్కి నిండుగా బాణము

ప్రా॥ హనుమంతు పైకేసి హద్దులేకుండ ॥ కొట్టుచుండగ నొచ్చి కోపించి హ
నుమంతు। ఉగ్రుడై ధరపైకి నురికి గెంతుచును॥ సాలవృక్షము పెరికి సర్వ
రముగా నెగిరి। అంబరము పైకేగి ఆరక్కసులను॥ జంపి యూపిమ్మటను సర్వ
సేననుగొట్టి॥ గుర్రములు రథములను గుంజగావించి॥ తోరణాగ్రమునందు
తీరుగానుండంగ। హతశేషులై యున్న అసురబృందములు॥ దశకంఠుని
దరికి తప్పించుకొనివచ్చి। పరమావమానము దెలుప వణకి భయమొంది॥ అపుడు
తనసుతుండైన అక్షయుని వీక్షించి। తాం ప్రశీఘ్రానంబేగి దగ్గరకు బోయి॥ దం
డప్రణామంబు లెగనాచరింపుచును అక్షయుని బలుక అసురేశ్వరుండు॥
మర్కటాధముబట్టి మంటలోపలగల్పి పరిగెత్తి విబలికి బాగుబాగనుచు॥
చతురంగబలములను చతురూర్పుకొని సారథులు ఘుమ్మలులోను సైనమై
లేచి॥ గదఖడ్గచక్రములు కరములనుధరియించి సింహనాదంబులను జేయు
చును వేగ॥ భేరిమృదంగాది భూరివాద్యధ్వనులు। శంఖనాదంబులును చ
క్కగా మ్రోగ్రియు॥ పైపైయుద్ధమునకు పట్టుదలతోబోవ। తోరణాగ్రము
నందు వీరుడై చెలంగి॥ కాలాగ్నిరుద్రుడై గ్రాలుచునున్నట్టి। వీరహనుమం
తుండు వీక్షించి మిగుల॥ ఆశ్చర్యసంభ్రమము అక్షయుడుపొందుచును। హ
నుమంతు వేగంబు పెనుపరాక్రమము॥ కని పెట్టజూడంగ ఘనుడు హనుమం
తుండు। లేశమైనా భయము లేక యంతటను॥ మధ్యాహ్న సమయమున మా
ర్తాండుచందమున। వెలుగుచునున్నట్టి వీరహనుమంతు ॥ పైని అక్షయుడ

అక్షయుని యుద్ధము

పుడు పట్టుదలతో మూకు। బాణములచే హనుమ ఫాలమునగొట్టె॥ ఆపిదప
నక్షయుని అమోఘ శరాణమును। త్రిప్పగుచు హనుమంతు ఢీకొనుచునపు
డు॥ రణము సలుపుచునుండ వంకభూధర మెల్ల। వార్ధినుంగిలి గెమరి వా
తములు దూరె॥ సూర్యతేజంబు సృక్కె వెలగోపులగిరులన్నియు
ను గూలినట్లాయె॥ చుక్కలు తెగిరాలె చోద్యంబుగానప్పుడు। ఉల్కాపా
తంబులు ఒత్తుగాదూరె॥ నింగి మ్రోయుచునుండె దిగ్భూతములన్ని। అ
న్నిదిక్కులనిండె అంధకారములు ॥ అసమయ హిందున అక్షయుడు మా
రుతి। బాణములచే హనుమ ఫాలమునగొట్టె॥ ఆదెబ్బకు హనుమ అతి
కోపమునుబొందె। కళ్ళనిప్పులురాల్చి పెళ్ళునలేచి॥ గట్టిగా నరుచంగ క
ల్పాంతమునుభంగి। దిక్కులన్నియు వణకి పిక్కటిల్లెనుగ॥ ఆత్యుగ్రుడై కే
.గి యంబరంబున కెగయు। అద్భుతగతితోప అక్షయుడుగూడ॥ ఆకసంబుకే

రెగసి హనుమంతుపై దాసి। ఘోరశరవర్గమును భోరమనిగురిపి। ఎదరె
రిపితేకుండ పడగొట్టగా హనుమ। అక్షయునిబలమునకు ఆశ్చర్యమొందిఅ
క్షయునితీక్షణము అగనిధిజసత్వమును। అగనిసాహస్యమును హనుమంతు
డాడ్చ అక్షయుడుకాలుడని అనకూడదనితలచి। సురలునసురులు గూడ
కొరగానుతించిరి॥ బలవర్ణాశ్రమములకు పటుకగ్గ్రగ్గముకు। యుద్ధనైపుణ్య
తకు నుత్సాహమునకు॥ అనుచుహనుమంతుండు అగ్నికణములురాల్చ।అం
కించెరొయిచరువు పొంకముగ జరువ॥ అక్షయునిఘనరథము నిక్షణముగుం
డాయె। నామధరపైగూలె పర్వతముగాలెను॥ పిమ్మటనక్షయుడు తెమ్మదే
లుమటిరిగి। ఖడ్గంబుచేబూని గగనతలమునకు। పీరిరాగ్గ్రజడచుచు వింత
గాజనుదేరి। హనుమంతుపైదాసి అట్టహాసంబు॥ గావించియుద్ధమును గవ
యుచునుండంగ। ఉగ్రుడైహనుమంతు డుత్సాహమునను। అక్షయునివీక్షిం
చి పక్షీంద్రుడురగమును। పట్టినచందమున పవనతనయుండు॥ అక్షయునిక
డకాళ్ళు చేతితోడుగబట్టి పుడమిపై కేతెంచి కసువింతగాను॥ చేబట్టితో
డలపుడు జెరిచింపాలుజేసి। వేషతోకీళ్ళన్ని విరిచివేయుచును॥ ఎముకల
న్నియుగూడ యేర్పాటుగాజేసి। భుజములనుబెరికేసి ప్రాగ్ణకోపమునబు
త్రిబద్దలగొట్టి భూమిపైబడవేసి। మట్టిమల్లార్చేసి మంటగల్పేసి॥ తనను
వీక్షించుచును ధరణిజనులందరును। గరుడులుయక్షులును ఘనభూతతతు
లు। సురలుమునిబృందములు చోద్యభయమునొంద। ఘోరణంబునకే
గె మారుతాత్మజుడు॥ హనుమంతుడక్షయుని హతముజేసినవార్త।వినిరా
వణాబ్రహ్మ విపరీతనుబొందె॥ నేలబడిదొర్లుచును చాలగాదుఃఖించి। మరి
కొంతసేపటికి మతిదిట్టపరచి॥

ఇంద్రజిత్తుని యుద్ధము.

ఇంద్రజిత్తునుజూచి హితవుతోడనుబిలచి। ఏర్పాటుసేయందమున వట్టుదలతో
డ॥ అస్త్రవిద్యలయందు అతిశ్రేష్ఠుడవునీవు। అన్నినీతులుగలవు అవనిలో
నీకు॥ బ్రహ్మదేవునినిన్ను వశ్యములుగావించి। బాణములనగొనినీకు వర
మమోఘమున॥ ఘనబలవంతుడవునీవు కార్యసిద్ధిచేసెదవు। శత్రుసంహారమునకు
సర్వజ్ఞమూర్తి॥ అస్త్రమునకుబలము నిన్నుసిప్పుగోరెదవు। మహాలోకం
బులయు చూడగానెచట॥ నిన్నుగాలినబంటు యెన్నిజెప్పినగాని। నీకుజు
మ్మానికని లేకుమనిలేదు॥ ఇదిగాకజెప్పెదను హితవుగావినుమటుత। జ
న్మదేవమ్ము దుజంబుమాలిమును॥ అతివీరుడై యుక్ష అక్షయకుమారుండు॥

|అతి శేనిబలులైన మిగత రక్కసులు॥ ఆ యువానరు చేత బొలసి రాశ్చర్యముగా॥
వెరిమొన్నరైనను మార్కటము చేత॥ చంపబడుటకు నేమి సందేహము లేదు॥
యంటి బలశాలి నిజముగా భువిని॥ లేకుగా వునన్ను నేను పైనంబనుచు॥ జ
ను శేరి నడచి జంపి వేగమున॥ జనముసొందుచును జగమెల్ల మెచ్చం
గ, జను శేరి నాయకులు దా నేక బలులు॥ దశకంఠ సుతుడు హితమానసుం
డగుచు చేసి సలహించి ప్రయోగించుతను। నే సములు పొంగ గంభీరమైన
యుద్ధమ్ము కాలి, నాగాను చు నిజ మోదము నను॥ జయము పొందుదు
టంచు పితరుని తోడ్కొని వింది చిన్నాడు లుప్తా ముమువాని వెళ్ళె మరి బలిష్టు॥అతి
భీకరంబైన ఆననంబులు మరియు। కామగమనంబులును గలిగి విలసిల్లు అశ్వ
ములు బూనించి ఆరథముపై నెక్కి। రవిచందమున వెడలె రావణసుతుండు॥
ధణాధణాధ్వనులతో తిన ముందే కేలు। మోగి యుధమునందు గ మోదంబుతో
డ॥ ధనుష్టంకారములు తిని జేయు చుండ గ, భూనభోవనాగ తరలెనడిసెం
ద్రజిత్తు॥ ఆనాదములు విను చు నరిగ యుగ సింహనాదంబులను జేసె నరనా
థ బలుండు॥ అపుడింద్రజిత్తుడు అతి వేగము వేచి। కపినాయకునిపైని గవ
యుని నద చెలగ యుద్ధసిద్ధుని జూడ నిర్ఘాతములంత। ఘనమహాసబృందములు
గగనమున నుండె॥ దిక్కులన్ని యు గప్పు కొనె దిరిగెను విహంగములు। వాపోయె
మృగములును వసుధ గన్పించె॥ సమరమంగళ్లు యను హాహాసధీరులనే।
బద్ధవైరులు మిగుల బలవీరవరులు॥ అయిన హనుమంతుండు ఆరావణా
నిసుతుడు। గలపి యుద్ధమునందు ఘనతరముగాను॥ యుంద్రుండు మరియు సు
ర చంద్రుండున లెవారు। తలపకుచు యుద్ధముకు ధైర్యాలు మూర॥ వనచ
రుని పైడాసి వడి నింద్రజిత్తుండు। దారుణ బాణములు ఘోరముని వేయ॥బాణ
ములు వారించి పవమానతనయుండు। అంబరంబున కెగయ నంతలోపలను॥
రక్తిగా బాణములు రాఘవుల దూతపై। అతిశీఘ్రముగ వేసె నంధకారముగా॥
పటు చాపమును చాల బాణంబులను దొడగి। శరపంజరముగ జేసె రుచిరుని పై
ని॥ శరపంజరమున మడు వరచిలుక చందమున। తప్పించుకొని పవన తనయుం
డు మెలగె॥ అరిదిగా శరజాల మవుడు దునుమాడుచును। గగనచరుడై మెలగె
ఘనుడు హనుమంతు॥ ఇట్లు వారివురును ఎరుగక నతమ బలము, మాత్సర్యము
చే వారు హెచ్చుగా పోరు॥ సమయంబులోపలను సర్వలుండై యొప్పు ఇంద్ర
జిత్తుండు ఆయు నెవ తెరిపి లేక॥ బాణంబులన్నియును బల్లొప్పవయినాను। తివ
చమత్కారముగ తప్పించుకొనుచు॥ అతి విచిత్రముగాను అంతరాళమున

దు, తిరుగుచున్నట్టి తరుచరనిజూచి। హనుమంతుబలమునకు అరుదం
దుచునునింద్రజిత్తుమదిలోన చింతించెనిటుల॥ హరిహరాదులకైన నల
వికానికిదుండనను చు బ్రహ్మాస్త్రంబు తనచేతబట్టి॥ పవనతనయునిపై నిశ
వమున నువదలంగ। అగ్నిమంటలు ధగధగ వ్యాకపముగ ప్పె॥ అసురులందరు జూ
చి అశ్చర్యపడుచుండ। పవనతనయునిబట్టి బంధించిరపై చె॥ సూర్యబింబమురీతి
చోద్యముగ హనుమంతు,నిశ్చేష్టితుండగుచు నేలపై కూలె॥ తెప్పిరిలియాపి
దవ తెలివొందిహనుమంతు॥ బ్రహ్మాస్త్ర బంధంబు బ్రహ్మ మునుతనకొసం
గినవరమనుచు హెచ్చుగా దెలియుచును। బ్రహ్మంగ్రిమారుతుల ప్రాపు
నాకుండ। యీయస్త్రబంధంబు యేపాటిదనుచు। ఆత్మలో దలచుచును
అతిభక్తితోను॥ బ్రహ్మాస్త్రమంత్రంబు పఠనంబుగావించి, బంధవిముక్తు
డై బరగుచునువానుమ॥ ఆజ్ఞాపనలవ అసురలచేజిక్కి। రావణునిస
న్నిధికి బోవనమాత్రి॥ అతికోపమొందుచును అసురబృందములెల్ల। పవనత
నయునిబట్టి భద్రంబుగాను॥ మోకులచే గట్టి శాఖలవలెగవసి। మొట్టుచును
పొడుచుచును తిట్టుచును పిలిచి॥ రావణుని సన్నిధికి రాక్షసులుగొనిపోవు।
సమయంబులోపలను సర్వులుపొత్తైన॥ అంజనీతనయుండు అసురేంద్రుదర్శ
నము। నల్పుటకైమిగుల సంతోషమునను॥ అసురులుతననెంత విసిగించినా
గాని। యేమియెరుగనిరీతి మోముపై కెత్తి॥ కళ్ళు చక్రదిప్పుచును పళ్ళుగిలిం
చుచును, మిటకరింపుచు గుడ్లు మిడుచూచుచును॥ గోళ్ళచే పక్కలను
గోరిబక్కుకొనుచు। వానరచేష్టలను వాలాయముగను। జేయుచునుండం
గ చేపట్టిదానవులు। దశకంఠుదాపునకు త్వరగగొనిపోయి। నిలబెట్టిదాన
వులు నెత్తిపై మొట్టుచును, పలుదెరంగులమిగుల బాధింపుచుండ॥ మిగు
లభయపడినట్టుమిష జేసిహనుమంతు। ఊరకనుండంగ ఉగ్రుడైనట్టి॥ ఇం
ద్రజిత్తుండప్పుడు యింగితుడుకాబట్టి, బ్రహ్మాస్త్రబంధంబు బాగుగావద
లి॥ అంజనీతనయుండు పోయినాడయున్నట్టు। దెలసుకొనిమదిలోను తెంపులే
నట్టి॥ ఆశ్చర్యమొకతట్టు అతిబిడియమొకతట్టు। అతిదుఃఖమొకతట్టు అతి
నిహ్మాదమున॥ బాధింపుచుండంగ పవమానసుతుజూచి। అతికోపమునుబొం
ది అసురేశ్వరుండు॥ తన్మచిత్రితమగుచు రంగైనబంగారు। ఆస్థానమంట

అంజనేయులు రావణుని మెచ్చుట.

పము నందుచెలగుచును॥ ప్రహస్తముదలైన ప్రముఖులమధ్యమున। దే
వతలలోపలను దేవేంద్రురీతి॥ కోటిసూర్యులవలెను గొప్పగావెలుగుచు

ణు॥కూర్చొనియుండంగ కూర్మితోడుతను॥ మారుతాతనయుండు నేరిజూచి
చువాని॥ తనమనసులోపలను తలపోసెనిటుల॥యీదివ్య తేజంబు యీరూ
పురేఖలును॥ యీవిలాసము మోము నీచక్కదనము॥ యీధైర్యశౌర్యము
లు యీసాహసముబలము॥ యీదేహలావణ్య మీయుదారతయు॥ మూ
డులోకములందు చూడబోమెన్నడును। గాసిదనుజాధిపుడు నీపాలకుం
డు॥ కాకుండినసుపీడు నాకాధిపత్యము దేవేంద్రునకుసకల దేవబృందము
కు॥ అధిపతిగానుండు అన్నిలోకంబులకును॥ యేకచక్రముగాను యేలుటకు
తగును॥ అనుచుహనుమంతుండు తనమానసులోపలను హర్షించుచుండం
గ ననుజేశ్వరుండు॥ కళ్ళెర్రగాజేసి కడుకోపముందుచును। పాహిహస్తువి
నుచుండ సాహసుండైన॥ దశకంఠధరుడుమిగుల ఘోరముగనొందుచును। ప
ల్కెనీచందమున పవనతనయునితో॥ [illegible] బంపించె యీచోటున
కునేడు॥ వనమేల చెరిచితివి భయము మిగులేక॥ జనులందరిబట్టి ద్రుంచి చెండా
డితివి॥ శంకేమియును లేక పంకివనచరుడ॥ అనిరావణుండిటుల ఆశ్చర్య
పడుచుండ॥ పవనతనయునితోటి పాపిహస్తుబలికె॥ నీతేజమీక్షించి నీవు
వనచరుడవనుచు॥ అనుటకవకాశంబు కనపడదు నాకును॥ నీవువచ్చినపనిని నిజ
ముగాదెలుపుము॥ నిముషంబులోపలను నిన్ను విడిపింతు॥ నిన్ను దూతను జేసి
పన్నుగానంపిరేమో॥ వరుణదేవుడో లేక నలకుబేరుండో॥ దైత్యవరుడో లే
క తగినబలశాలైన॥ యేదివ్యపురుషుండో యిచ్చటకునిన్ను॥ బంపినదైనం
బు సంపూర్ణముగనీవు॥ వివరించిదెల్పినను వేగవిడిపింతు॥ అనిప్రహస్తుడు
బలుక నతనితో హనుమంతు॥ దెల్పెనీచందమున ధీరతలు మీర॥నాపేరుహ
నుమంతు నాతండ్రిపవనుండు॥ నేనురామునిదూత నేతసుగ్రీవు॥ మంత్రినై
యున్నాను తంత్రమేమియులేదు॥ జానకిని వెదకుటకు నేనువచ్చితని॥దశకం
ఠుదర్శనము తక్కినమార్గముల॥ దొరకదనివనమెల్ల చెరకియీగతిని॥ బ్ర
హ్మవరమునుబట్టి బ్రహ్మాస్త్రముకు నేను॥దొరకిదశకంధరుని దొడ్డరూపం
బు॥ చూడవేడుకతోడ నూటిగానీగతి॥ రాక్షసులచేజిక్కి దీక్షనిటువస్తి॥

అంజనేయులు రావణునితో సంభాషించుట.

అనిరావణునిజూచి హనుమంతుడీరీతి॥ బలికెలేశంబైన భయములేకుండ॥
నీకుసోదరుడైన నృపుడు సుగ్రీవుండు॥ ధరణిపాలకుడైన దశరథాత్మజుడు॥ని
న్నుకుశలంబడిగి నిజబుద్ధులుగరప॥ నన్నుబంపిరివారు పన్నుగానిటకు॥ ఇ
గాదికజెప్పెదను హితవుతోడుతవినుము॥ దశరథనందనుడు తండ్రియాజ్ఞ

లను॥ నైగొనుచునదవులకు ఘనుడైనలక్ష్మణుని॥ వెలదిజానకిగూడ వెంట
గొట్టుకొని ॥ దండకారణ్యమున దనగుచును వేగమున । ఖరదూషణులబట్టి
ఖండించిపిదప॥ సీతనుగోల్పోయి శ్రీరామచంద్రుండు । సౌమిత్రితోగలసి
నతివివెదకుచును॥ ఋష్యమూకముజేరి యాధిగాసుగ్రీవు॥ చెలిమిసంపాదించి
చలముబూనుచును॥ వాలినిదునుమాడి వానిరాజ్యంబెల్ల॥ సుగ్రీవునకుసం
ద సంతోషముగానొసగి॥ పట్టంబుగట్టుచును పావనిజానకిని॥ అన్వేషణముకొ
రకు అన్నిదిక్కులకు॥ సుగ్రీవుడానతిసి శూరులైవెలిగేటి । కపికోటులను
బంపి కడపటనునన్ను॥ రాముడునుసుగ్రీవు రయమునను బంపంగ । అర్ణవం
బునుదాటి అవలీలగాను॥ లంకలోపలజొచ్చి పంకజాక్షినినేను । గనుగొం
టినాశోక వనమధ్యమందు॥ బుద్ధిమంతుడవగుచు భూపుత్రినిక్లేశ । చెరదె
చ్చితివినీవు చేటుమూడంగ॥ పాపమునకొడిగట్టి పరమపావనియైన । సీతనీ
చందమున చిరులుజెరుపుకొని॥ డెచ్చుటదిధర్మమే తెలివిలేకుండంగ। భూ
రిదుఃఖంబులను పొందెదవునీవు ॥ పూర్వముసిరియొక్క భుజదర్పమణచిన।
శివునిచాపముద్రుంచి చిందుగావించి॥ వాలంబుచేనిన్ను వడిగబంధించిన।
వాలినొకబాణమున గూలంగవేసి ॥ బలుడవైయున్ననిను బంధికానంగా
గొట్టి। ఖయిదుచేసినయట్టి గార్తవీర్యునను। వ్రతిభంజించిన పరశురాముని
శౌర్యగర్వాపహారంబు గావించినట్టి। కానిరాక్షసులైన ఖరదూషణాదు
లను। ఖండించిబరిమార్చి ఘనతకెక్కుచును॥ బలశాలియునుమరియు పటు
తరసమర్థుండు। బాణవిద్యలయందు ప్రబలుడైయున్న॥ ఆరామచంద్రునికి
అపకారమునుజేయ। హరిహరాదులకైన అల్పబ్రహ్మకైన॥ అతనిఘనబా
ణముల హతులుగాకనువారు । బ్రతుకశక్యముగాదు బాగుగాసమ్ము॥ రా
మునిబాణములు లక్ష్యంబుగాబోయి। మంటలుమండుచును మింటనంటు
చును॥ నీకరంబులునురము నీకంఠముఖములను।నీమస్తకముమరియు నీదుకీ
ర్తిన్ని॥ ద్రుంచినినువధియించు ధీరత్వమునుజూపి। అష్టమేమియు లేదు అన్ని
లోకములు॥ ఇదిగాకలక్ష్మణుడు ఎదురుకొసబాణములు। సంధించివిడచిన
ను సర్వలోకములు। మండిపోవుటగాక మత్తగజయశ్వములు। రథములు
సైన్యంబు రయమునను నీవు। లంకసహితముగాను శంకలేకనుకాలి। నిము
షంబులోపలను నీటిలోగలయు॥ వెయిమాటలేటికిని వినుమురావణబ్రహ్మ।
నీలంకసహితంబు నిన్నుబట్టుకొని ॥ నిర్ధూమధామంబు నిముషంబులోపల
ను। చేయుటకునేజాలు శీఘ్రంబుగాను॥ సుగ్రీవుమొదలైన శూరకపిబృం

కములు। కెదుట శ్రీరాఘవులు ఏర్పాటుగాను॥ నిన్నుగాంచి వినవనుచు వస్తు
గాశవధంబు। గావించినందునను భావమున నేను॥ శ్రీరామకార్యమును శి
రమందుధరియించి। ఊరకుంటినినేను ఉచితమార్గమున॥ లేకపోతేనిదు వి
క వత్సమకోరికి। అంతకునిపురమునకు అతిసూక్ష్మగతిని॥ పంపుటదినాకెం
త పాపాత్ముడా వినుము। మరియొక రహస్యంపు మాటయునుగలదు॥ అసు
రులును అసురులును అలయక్షకిన్నరలు। గంధర్వులును మొదలు కిడను దే
వతలు॥ నినుజంపరాదనుచు నీకేజసంభవుడు। వరములిచ్చినమాట కరిమి
నిక్కంబు॥ గానినరవానరుల కరముల చేనీవు। చావక పోరాదు చక్కగా నె
రుగు। గనుక ఘనరాముండు మనుజుండు ఘనుడైన। సుగ్రీవువానరుడు సూ
టిగా వినుము॥ వారిరువురునునిన్ను వధియింతురు దినిజము। మనము వనమ్మ
మిా దనుజాధముండ। గావునని పుట్టైన ఘనరామచంద్రునికి। జానకినర్పిం
చి జగము మెచ్చంగ॥ శిరమువంచగానిబలికి శంకేమియునులేక। లంకనేలుము
నీవు రావణాబ్రహ్మ॥ అనిహనుమబలుకంగ అసురేశ్వరుడుమిగుల। ఆగ్ర
హంబునుబొంది అగ్నిగాల్చుచును॥ ఖడ్గంబునుబట్టి మడియజేయుదలంచు

హనుమంతుని చంపకూడదని విభీషణుడు పలుకుట.

చు। ఆజ్ఞలొసగు మనుండ నంతలోపలను॥ తమ్ముడు విభీషణుడు త్వరితం
బుగావచ్చి। పలికె నీచందమున పట్టుదలగాను॥ అన్న రావణబ్రహ్మ వన్ను
గావినవయ్య। సర్కటునిజంపుటకు మనసెటులగలిగె॥ అతడు నీకోపముకు
అగుటదియేరీతి। అతడగ్ని దేవుడా అల్లవరుణుండా॥ అతడింద్రుడా లేక నల
కేశుడా లేక। వాయుపుత్రుండా వాలిజాననుడా॥ ఎన్ని చెడుమాటలను ని
న్నాడినాగాని। అతనిజంపుటనీకు సర్వంబుగాదు॥ దూతలనువధియింప పా
తకము గావునను। తగుమాత్రముగ చేసి దండనము చాలు॥ అనీతికోవిదులు
అందముగ బల్కెదరు। గనుక శాంతము జేయు ఘనుడనా యన్న। అనుజుని
మాటలను ఆదరముతో వినుచు॥ దశకంఠుడీరీతి దనుజులతో బలికె॥ వనచ
రాళులకెల్ల వాలమందున్న ప్రీతి। గనుక నీతని తోక గాల్చిమారంత। పట్నం
బులోనుండు ప్రతివీధిలోపలను। కలియద్రిప్పుచు రండి చలముతో నేసి॥ అని
రావణుడు బలుక దనుజులందరుగూడి। నూలుబట్టలు దెచ్చి నూనెలో ముం

హనుమ లంకను గాల్చుట.

చి॥ అదివరకు హనుమంతు హద్దు లేకుండంగ। పెంచినవాలమును వంచి బట్ట
కొని॥ తుట్టమొదటినుంచి బట్టలన్నియు జుట్టి అనలంబు ముట్టించి అమిత

గనూది॥ జ్వాలలునగావింప జవముగా మండుచును । మంటలునుపొగలెల్ల
మింటనంటుచును॥ ఉన్నసమయములోన ఉత్సాహమొందుచును। అంజనీ
తనయుండు అతి వింతగాను ॥ వాలంబు దిప్పుచును భీలంబుగానగ్ని।
కణములను రాల్చంగ కడుభయము నొంది ॥ హా చిత్రమని బలికి అసుర
బృందములెల్ల । హనుమ వీక్షింపుచును ఆశ్చర్యముగను ॥ ఢంకాలు భే
రీలు దగిసమృదంగాలు శంఖములు కాహళులు ఝాంకారగతిని॥ మ్రో
యుచునుండంగ హాహాయనుచు కేకలను। మాయరక్కసులపుడు వేయు
చుండంగ॥ హనుమంతువాలంబు పెనుప్రళయగతితోడ।మండుచునుండం
గ చండగతితోడ॥ కొందరు దానవులు శోకంబు చీరంగ।సీతసన్నిధి కేగి వా
తాత్మజునకు॥ వాలమును ముట్టించి వడిగ పురవీధులను। దిప్పుచునున్నా
రు తీవ్రంబుగాను॥ అని చెప్పగాసీత అతివిచారము నొంది। అగ్నిదేవునిగూ
ర్చి అతిభక్తితోను॥ ప్రార్థనలుగావించి పవనతనయునియందు। కృపజూపు
మనిగోరుచు కూర్మితోనగ్ని॥ ఎంతమండిననుగాని హిమముపలె హనుమంతు।
తనువుపై చల్లగా తగలసాగెనుగ ॥ అపుడు హనుమంతుండు ఆశ్చర్యము
నుబొంది । తనమనసులోపలను దలచెనీరీతి ॥ చక్కగా శ్రీరామ సామర్థ్య
మును బట్టో। భూపుత్రికారుణ్య భూరిసేతువను॥ గాక పవనునియొక్క క
డునపాయమువలనో। అగ్నిదేవుడు నన్ను అంటకున్నాడు॥ అనుచు హనుమం
తుడు అధికసంతసమొంది। ఆదానవులుగట్టి నన్నిపగ్గములు॥ అవలీలగా
ద్రెంచి ఆర్చుచును గెంతుచును। అంజనీతనయుండు అతివేగమునను॥ గొప్ప
పొడవైయున్న గోపురాగ్రమునందు। వాలితవగాత్రమును వడిగ తగ్గించి॥
సూక్ష్మరూపముదాల్చి చోద్యముగ రక్కసులు। తనశరీరమునందు కట్టం
బుగాను॥ గట్టిపగ్గములు చుట్టబడనువిప్పేసి। పర్వతాకారుడై ప్రజ్వలింపు
చును॥ వాలాగ్రమందునను జ్వాలలన్ని మిణుగురులమండుచునుండంగ చం
డతేజమున॥ లఘువులు వేయుచును లంకపైనెగబడుచు। ఘనగోపురముల
న్ని గాల్చుచుండంగ॥ భూమియాకాశములు పొగలుమంటలచేత।నిండియె
త్తునమంచి సింగిణుట్టుచును॥ గచ్చుగల బంగారు రత్నసౌధంబులును। మణి
నిర్మితంబైన మంటపంబులును ॥ అశ్వశాలలు మరియు అందమైయొప్పెటి।
కనకరథశాలలును గజశాలలన్నియు॥ ఆయుధాశాలలను అలరుచునుండే
[illegible] పానశాలలుమరియు పాకశాలలును॥ గాల్చుచును హనుమంతు కాలరు
ద్రుండగుచు। యింటింటిపైదాటి మంటపయములను॥ ప్రీతితోడుత గాల్చ

పిడుగులవలెనిండ్లు। ధ్వనులు జేయుచుగూలె ధరణిపైనపుడు॥ కడుభయం
కరగతిని గగనంబుభూమియును। అగ్నిమంటలుగప్పి ఆశ్చర్యముగను। తె
రిపిలేకుండంగ తెగమండుచుండంగ। దశకంఠునునుకొలుచు దనుజులందరు
ను॥ అధికమైమంటేటి అగ్నిజ్వాలలుజూచి। మిగులదుఃఖమునొంది నగరు
లోపలను॥ నిలువజాలకపోగ వెలుపలకు జేరెంచి। తమకేమిగతియనుచు
తల్లడిలుచుండ॥ కొందరుఘనసభలను సంధ్యచేదారి। కనబడక వీధులను
ఘనపొగలుగ్రమ్మ॥ పూపిరసాలుపకను చావుగామృతులైరి। బాలవృద్ధు
లుమిగులభయమునొందుచును॥ ఒంటిపోగులు చేతులనుదండిగాబట్టుకొని॥ ఇం
డ్లనువిడుచుచును ఒళ్లుదెలియకను॥ వెలపలకుజనుదేరి సాలపకనుపొగసె
గల, అంగణంబులవార్పు హతముకాబడిరి॥ మద్యపానముచేత మైమరచి
పతిసతులు। క్రీడాంతమునయలసి కూడివిదిరించు॥ మంచముల్పైనుండి మం
టలచేగాలి। జచ్చిబూడిదెగలసి రచ్చరవ్వగాను॥ కొందనురక్కసులు తొం
దరనుబడి వేగ। సొమ్ములకాసించి సొమ్ముమోదుచును॥ ఇండ్లలోపలజొ
చ్చి యేడ్చిమొరబెట్టుచును। అగ్నిమంటలచేత హతులైరి వేగ॥ కొప్పులను
విడిపోయి కొందరుదానవులు। మరికొందరునుయొడలు మరచిభయమొం
ది॥ కట్టుబట్టలయందు జ్ఞాపకంబులులేక। కొందరుదానవులు సందుసందు
లకు॥ బరువారిమార్గములు గురిదెలియజాలకను॥ అనలంబుపాలైరి పెను
దుఃఖముననూ॥ ఈరీతిగాలంక ఎడతెరిపిలేకుండ। మండికాలుచునుండె చం
డదీప్తులను॥ అగ్నిజ్వాలలుదగిలి అశ్వంబులునుమడిసె। కరులునేలనుగూ
లె గిరులచందమున॥ పక్షులు తెగకాలి పారావతంబులును। చిలుకలును
హంసలును చిందులైజచ్చె॥ నెమలిబృంగములెల్ల నమసెను పెనువేసను। తే
రులునుయంత్రములు చూర్ణమైపోయె॥ ఆయుధములన్నియును అగ్నిపా
లైపోయె। ధాన్యరాసులుమండి దగ్ధమైపోయె॥ వజ్రవైడూర్యములు వర
నీలములుమరియు। పవడంబులునుదివ్య పద్మరాగములు॥ మొదలైనరత్న
ములు మొత్తంబులై గాలి। చూర్ణమైచెడిపోయె చోద్యంబుగాను॥ గోపు
రహార్మ్యములు గూలెనుధరిపైని। బంగారుకుడ్యములు రంగుగాకరిగె॥ జం
టాలుగొడుగులును మండిభస్మంబాయె। ధనముండుకొట్లన్ని తగలబడిపో
యె॥ ఈరీతిగాలంక మారుతాలినయుండు। కాల్చిదగ్ధముజేసె కడువింతగా
ను॥ లంకబొత్తిగమండి పొంకమంతయుబోయి। అన్నివస్తువులపుడు అగ్ని
లోగలసె॥ పొగలుమంటలచేత పూర్తిగానిండుకొని। కాలుచుమహారూపంబు

గోలుపోవుచును। భస్మమై చెడిలంక పాడుపడియుండంగ। క్రూరులుగాను న్న వీరరక్కసులు॥ కోపాగ్నిరాలంగ కూడుకొని యేతెంచి। పరిఘత్రిశూలములు పట్టిసంబులును॥ ముసలగదలును మరియు ముద్గరంబులు మొదలు ఆయుధంబులు బట్టి హనుమంతుడాసి॥ ఘోర యుద్ధము సేయు వీరహనుమంతుండు। వైరిదానవులార విరవీగకుడి॥ అనిబలికి హనుమంతు తనవాలము నుద్దిప్పి। అరక్కసులగొట్టి హాశముగావించె॥ ఆలంపదహనంబు అశోకవనమ్మయము। గావించిహనుమంతు గాలిలు చుంకంగ॥ రాక్షసభటులంత రమ్యమేడలపైని। ఆశ్చర్యభయములను అంజనీసుతుని॥ వీక్షింపుచుండంగ వింతబడిగంధర్వ। విద్యాధరులుసిద్ధ విమలకిన్నరులు॥ కింపురుషమునిగణము కీర్తింపుచునుమిగుల। కొనియాడుచుండంగ హనుమంతుడంత॥ తన వాలమార్పుటకు త్వరగాను వార్నిధికి। జనుదేరుచుండంగ జానకినిసరమ॥ కలుసుకొనివీనులకు కడుసంభ్రమలరంగ। శుభవార్తవినీతి చోద్యముగ చెల్పె॥ వినుముసీతాదేవి హనుమంతుకొరకీవు। చింతింపపనిలేదు ఎంతమాత్రంబు॥ మారుతాతనయుండు తీరుగాకట్లన్ని। తెంచుకొనిరక్కసుల దిట్టంగాను॥ చెండాడి తెగటార్చి మెండుబలములుజూపి। దిక్కులనన్నిటిని పిక్కటిలజేసె॥ వాలంబునందుండు భీలమంటలచేత। లంకభవనములన్ని శంకలేకుండ॥ కాల్చిభస్మముచేసి కడుక్షేమముననుండె। ఆపదేమియులేదు అతనికెప్పుడును॥ పరమబల్కినయట్టి సంతోషవాక్యములు। అమృతసమముగ తోచె నతివచెవులకును॥ అపుడుసీతాదేవి హర్షంబునొందుచును। ఆశ్చర్యసంభ్రముల నలరుచుండంగ॥ ఆసమయమందునను అంజనీతనయుండు। కాలినలంకెల్ల కనులవీక్షించి॥ తనివినొందుచునుండ తనమానసములోన। దలచిసీతనుమిగుల తత్తరమునొంది॥ కోపాగ్నిచేనేను కోరిలంకనుగాల్చి। ఘోరప్రతిచందంబు బొత్తిగామరచి॥ యీ చెడ్డకార్యమును యొడలుదెలి

లంక కాలినప్పుడు సీతనుగురించి హనుమంతుడు చింతించుట.

యక జేసి। స్వామిఘాతకుడైతి నేమిసేయుదును॥ కోపములుగలవారు గురువులయందైన। పరనింద మొదలైన పాపములకైన॥ సంశయముబడరెవరు శంకేమియునులేక। కోపమెప్పుడుఘోర పాపహేతువగును॥ మహనీయులే వేళ మంచిచెడ్డలుజూచి। మరిపనులు జేయుదురు మందుడై నేను॥ విపరీతపనిజేసి వెర్రినైతిసియకట। అగ్నిజ్వాలలవలన అతివసీతకును॥ భయముగల్గుచు నేమి బాధలపడెనయ్యో। నృపులనన్నిధి కెట్టుల నేనుపోగలను॥ మార్తాండకులుమింద్ర

సుగ్రీవునకు నేను। యేమని చెప్పుదును యేమితోచదుగ । దావుకంటె
వేరు సాధనము గనబడదు। అనిచింతలనుబొంది అంజనేయుండు। మరికొం
త సేపటికి మదిదెచ్చుకొనితిరుగి। తనమానసములోన తలపోసెనిటుల॥ ద
శరథసుతునకును తరుణిసీతమ్మకును। దాసుడనై యున్న దనకువామేన్యుఆ
శ్చర్యగతితోడ అగ్నిసోకకనుండ। ఆతల్లి కేరీతి ననలమంటునుగ॥ మరియు
సీతాదేవి పరమపావనిగనుక। అసలమెట్టులసోకు నామెదేహముకు ॥ అని
బలుకుచుండంగ ఆకాశముననుండి। సిద్ధచారణులపుడు చిత్రముగబలికె ॥
అంజనేయునివంటి అధికమగుబలశాలి। పుడమిలోపలలేదు కడుచిత్రముగ
ను॥భూజనములందరును భూరిసుతులను జేయ।దానవకోటులనుతెగిలివధియిం
చి॥అతిభయంకరయమైన అగ్నిమంటలచేత। లంకనుహనుమంతుండు శంక
లేకుండ॥ కాల్చునసమయములోను ఘనవాలమందునను।అతిఘోరమునమం
డు అగ్నిలేశంబు॥ కాలకనుచల్లగా గంధంబువలెదోచె । పణతిసీతాదేవి
భాగ్యమెట్టిదియొ॥ విను మహానుమంతుండు పెనుసంభ్రమముబొంది । బరు
వారిభూపుత్రి పాదములకొరగి॥ సాష్టాంగములుజేసి చక్కగానిలువంగ। ఆ
నంద మొందుచును జానకిటుబలికె॥ వాయునందనవిను వాయుదేవుడనీవు।
గరుకుండుమువ్వారే ఘనసముద్రము ॥ దాటంగినోవుదురు తథ్యంబుగా
జపుడు। గానిశతృలచేత గ్రిప్పు నిమిగుల ॥ ఘోరమగునిలంక గోటచే
మీటించి। కాల్చుటకునీయంట ఘనులెవరు లేరు॥ పాడుదనుజులునిన్ను పట్టి
గట్టినయట్టి। అగ్గింబులన్నియును భడ్రంబుగాను॥ ఛేదించివచ్చితివే క్షేమ
మేనానీకు। అనలంబునీమను నంటకుండగను॥ అతిక్రూరులైనట్టి అసురకో
టినిజంపి। అలసటనొందియును అంజనీతనయ ॥ వారధనేలాగు తీరుగాదా
టెదవు। భయమునాకగుచుండు పవనతనయుండ ॥ నీవుతనుదిగనాడి పోవ
కుండినదనుక। బాయనిదుఃఖములు బాసిపోయినవి॥యీవక్కరోజైన యి
చ్చటనీవుంటె। కొంతవరకునుదుఃఖ సంతాపమణగు॥ గనుక నేడిచ్చోట వె
నుకదీయకనుండి । రేపువెళ్ళుమువత్స పాపరహితుండ ॥ ఓతల్లిసీతమ్మ
వోర్పుమీమాయమ్మ। చింతినీకేటికిని శీఘ్రింబుగాను॥ రామసౌమిత్రులు

సీత హనుమంతునిజూచి సంతోషించుట.

నూ రాజైనసుగ్రీవు। ఘనతరంబైనట్టి కపిసైన్యములను॥ కొనివచ్చియిచ్చట
ను దనుజనాథునిఘృంచి। సాకేతపురముసకు చక్కగానిన్ను ॥ కొనిపోయి
రాముండు జనులెల్లమెచ్చంగ।రాజ్యమేలుచునుండు రమ్యంబుగాను॥ అని

టలిక హనుమంతు జనకతనయకు మొక్కి! కలవందితర్వరగాను సలలితంబై వ! సాలవృక్షంబులును మాలతీవృక్షములు। తాంబూలహింతాల తాలవృక్షములు॥ లతగుల్మకుంజములు లలితచందనతరులు। అతిభయంకరగతిని ఆర్చుచున్నట్టి॥ సింహశార్దూలములు చిత్రభీకరమొప్ప। గండభేరుండములు ఖడ్గమృగములును॥ భల్లూకములు మొదలు వనమృగంబులుమరియు। శుకములుశారికలు పికబృందములును ॥ మునులుయక్షులుమరియు ఘనమైన గంధర్వ। కిన్నరకింపురుష కీర్తితంబైన ॥ పర్ణశాలలుగలిగి భాసిల్లుచున్నట్టి॥ పర్వతముపైనెక్కి పవనతనయుండు॥ సింహనాధము జేయ చిత్రంబుగా ధరణి। యాకాశముకదలి అదరిపడిరంత॥ అప్పుడుహనుమంతు కుప్పించిదాటుచును। పక్షులతో ముందు పర్వతమువలెను॥

హనుమంతుడు సీతనుజూచివచ్చుట.

ఆకాశమునకెగసి అతిశీఘ్రగతితోడ। భీకరాకారుడై కేకవేయుచును॥ ఆంజనేయులు జేయు అతిఘోషితంబైన। సింహనాదధ్వనులు చోద్యంబుగాను॥ కపిముఖ్యులందరికి కర్ణములుసోకంగ। వారుతరులునుగిరులు తీరుగానెక్కి॥ కనులజూచుచునుండ ఘనజాంబవంతుండు। కపులతో నీరీతి కరుణతో బలికె॥ వినుడుసోదరులార హనుమంతుజానకిని। గాంచకుండినయెడల కడుమోదగతిని॥ సింహనాదంబులను చెలగటుల జేయుచును। వచ్చుటకుకారణము హెచ్చుగా లేదు॥ జాంబవంతుండిటుల చక్కగాజెప్పుచుండ। అతివేగమునవంత నాంజనేయుండు॥ మధ్యసాముద్రమున మైనాకమునుజూచి। దానిపైనొకమారు తనవ్రేలుమోపి॥ అంబుధినిదాటుచును అతివేగమునవచ్చి। మహేంద్రనగముపై మారుతాత్మజుడు॥ ఉరకగాపర్వతము ఉదధిలోనికిగ్రుంగె। ఆశ్చర్యమొందుచును అంగదుడు మొదలు॥ ముఖ్యవానరులంత ముదముతో నుండునపుడు। కౌగలించుకొనుచు ఘనవాయుసుతుని॥ అధికసుతులును జేయ అంజనీతనయుండు। చక్కగానంగదుకు జాంబవంతునకు॥ దండప్రణామములు తగనాచరింపంగ। దీవించివారపుడు దివ్యఫలములను॥ తెప్పించియుంచంగ యొప్పిదంబుగకపులు। హనుమంతుచుట్టు వారక్షమునుండి॥ చక్కగాభక్షించి సరససల్లాపములు। ఆడుసమయములోన అవనిజానకిని॥ గాంచివచ్చితిననుచు ఘనుడుహనుమంతుండు। చెప్పగాకపులెల్ల గొప్పహర్షమును॥ పొందివాలంబులను పొడవుగాపైకెత్తి। మిన్నందియుప్పొంగి మిగులగంతులుచును। అప్పుడుకపులందరును ఆస్థలం

బనువిడచి। దుర్ధరమున్మ్రుగబోయి తొందరతోడుతన్ను శిఖిశిలాతలమునం
దుత్సాహములుమీర। పవనజుండునుజాంబవంతుడునుపనస।గవయగవా
క్షులును గంధమాధనుడాది। వానరులందరును వరుసగాగూడి॥ ఆమధ్య
రంగమున ఆంజనేయునిబెట్టి। హర్షమునగూర్చుండ అంగదుండపుడు॥ ఆ
నందమొందుచును ఆంజనేయునిజూచి। భాషించెనీరీతి భాసురంబొప్ప॥ త్వ
రితముగజలనిధిని దాటినీవలెనిటుల। వచ్చినవారెచట వసుధలోలేరు॥దివ్య
చరితుడవీవు దేవతులైనాను। నీకుసాటెందుకును నిజముగాగారు॥ భూపు
త్రికనినీవు పొందుగామాకొక్క। ప్రాణములురక్షించి ప్రబలితివినీవు॥రా
మునినన్నిధికి రమ్మనమేగెదము। అనిబలుకగానపుడు వినిజాంబవుం

హనుమంతుడు జాంబవునితో లంకవృత్తాంతము దెల్పుట.

డు॥ ఆంజనేయునిజూచి ఆమోదమొందుచును। వారధినీవెటుల వడిగదా
టితివి॥ దనుజపట్నంబీవు తగనెట్లుజొచ్చితివి।జనకపుత్రికనెటుల గనుగొం
టివీవు॥ ఆమెనినువీక్షించి యేమనిభాషించె। అసురబృందములోన మన
లితివియెటుల॥ అనిజాంబవుండడుగ ఆంజనీతనయుండు। కపిసేనలందరిని
గాంచియిటుబలికె॥ మధ్యసంద్రములోను మైనాకుడొచ్చుటయు।సురసవ
చ్చినతీరు చోద్యంగాను॥ సింహికాహింసయును సింధునిస్తరణంబు। లంక
లోజొచ్చుటయు శంకలేకుండ॥ సీతనుగాంచుటయు ప్రీతితోనానతితో,
భాషించుచందమును వనముబెరుకుటయు॥ దానవులజంపుటయు తనరొ
క్కబంధంబు। లంకనుగాల్చుటయు లంకచరితంబు॥ పిదపజానకితోడ ప్రీ
తిసంభాషణయు। జెప్పగాకపులంత చెలగిహర్షించి॥ అపుడమితబలుడైన
అంగదుడుహర్షించి। పలికెనీచంమున వనచరులతోటి॥ జనకసుతదేకుండ
మనమురాముసకడకు। అరుదెంచుటయుమనకు పరువేమిగాదు॥ గనుకమన
మందరము కడలిత్వరగాదాటి। రావణునిపురికేగి రయముతోడుతను॥పూ
నిదీక్షనుమనము జానకినిదెచ్చెదము। రండికాకుండినను రంగుగానాకు॥ఆజ్ఞ
లొసగినయడల అతివేగమునసేను। బోయిసీతనుదెత్తు భూరిహర్షమున॥బ
లుడురాణబ్రహ్మ పావకాస్త్రము మొదలు। బాణచయములయొక్క వేణ
ముజూపుచును॥నాపైనిసంధించి యేపారకొట్టినను। లెక్కసేయకనేను యొ
క్కసిముషములో॥ దశకంఠుమొదలైన దానవవీరులను। ద్రుంచివచ్చెదనే
ను ధృతులుమీరంగ॥ పవనతనయుండొకడె బాహుబలములచేత। దనుజు
లందరిబట్టి దునుమగలిగుండి। ఘనబలులమైయున్న గజుడుగవాక్షుండు।
గవయుండుమయుడును గంధమాధనుడు। పనసుండునలుడును ఘనజాంబ

కంతుంచు వీరందరును జేర తిరుగా మనకు॥ గనుక మన మందరము కినుక తోడ పుతోయి। సీతను దెచ్చెదము శీఘ్రింబుగాను॥ లేకపోతే నేను లిప్తలోపలనో పు। జానకిని దెచ్చెదను జగము మెచ్చ॥ అంగదుడు సీటుగాలుక నాలించి జాంబవుడు। పోమరచిపోతివా అంగదా నీవు॥ సునా సుగ్రీవుండు మాతో సీతను వెదుక। బంపగ కార్యంబు ఫలియించెనిపుడు॥ అంతటితో చాలు అల సాదు రాముండు। రంగంబులోపలను కానను నిజంబు॥ ఘుపక్షిత్నము జేసి కనిబెట్టియున్నాడు। గనుక మనమిపుడు పోయి సెనుజూడకను॥ రాముని బాలికని

కపులు సుగ్రీవుని వనములో ... మ్చుట.

రండిపోదామనగ। హనుమంతు నాజ్ఞచే వనచరులు గుంపులు॥ హర్షమానసుల గుచు అతిశీఘ్ర రాక్షసుల। మేరువు దగనములు తీరుగా వారు॥ గగనజంబుల బోలి మహిత తేజముతోడ। అంబరంబున కెగసి అమ్మో ముగాను॥ చనుదె రివాకంత ఘనముగా విలసిల్లు। పుష్పఫలములతోడ పూర్తిగా నిండి॥ నందనవనము వలె సుందరతరమగుచు। శూరుడగు నామమున సుగ్రీవునా మ॥ కాపులోనున్నట్టి కడుదివ్యమధువనము। ప్రవేశించినను హెచ్చు గానపుడు॥ అంగదుని శలవంది అప్పుడు వనచరులు। వెంబడి నెక్కినను చెల గిజేయకను॥ పట్టసిండాపళ్ళు దిట్టముగ భక్షించి। కొంగు గానందు దిరుచుచుండగ॥ కొమ్మ చేపలము కొసిగ లుదిక్కుగను। విసురుచును తేనెలు వినగకను ద్రావి॥ ఎక్కువను తేనియల వాక్కువతో తిప్పుచును। తమతోకలను పైకి తక్కుచును యెత్తి॥ గంతులను వేయుచును గట్టిగా నవ్వుచును। ఆడుచును పాడుచును హాయిగా వారు॥ కొమ్మపై నెక్కి దొమ్మిగా వ్రేలుచును। నేలను గూలుచును నెమ్మంబుతోడ॥ తరుశాఖములనుంచి దాటి గంతులు వేసి। బ్రాకుచును చెట్లపై పరమమోహమున॥ పండిన చెట్టుపై వానరనొకడెక్కి। ఫలములను దిను మొదడ వచట నుండొకడు॥ వానిచే ఫలములను పూర్తిగా కొసివేగ। బరువాకుచుండగ మరియొకడొచ్చి॥ ఆ ఫలములను గొనుచు నతివేగమున బోవ। వేరొకడు జబుగే పేరంబుగాను॥ వాటినిలాక్కొనుచు నూటిగామింగుచును। ఒక్కని శిరముపై మరియొకండెక్కి॥ వాని శిరమందునను వరుసగా వనచరులు। దొంతులుగా నెక్కి వింతగా నాడు॥ సమయంబులోపలను సత్వరముగా నొకడు। వచ్చి చూచ్చుగత వ్వ వానరుల దొంతి॥ నేలగూలుచు వారు కోలాహలము గాను ఫలములను మెక్కుచును మహాహర్షమున॥ తేనియల ద్రాగుచును పూవుకుసుమంబులను మొగలుశాఖలును మొదలంట దెంపి। కొమ్మలను మాత్రంబు నెమ్మదిగా విడి

చి॥ ఇక్కడవన్నియును ధ్వంసంబుచేసి । ఘనమైనమా మధువనము గాసిజేయు
మకపులు। బహుభంగులీరీతి పడిపోవుచు [illegible] వనము [illegible] వన
చరులంతటను। అతిశోకము దూచుచు [illegible] మిటుల
[illegible] చెలువుమారెనని [illegible]
[illegible] పనచరులను [illegible] వాలాయ ముగిసి॥ ఫలములనుదిను
[illegible] భయమువలదనిబలుక [illegible] వనమం
దు [illegible] పరమునుమాపను ॥
అంగ [illegible] అనిరి [illegible]
వనపాలురను [illegible] వనచరులంతటను । [illegible] దలిసికొట్టి॥
[illegible] భయము
నొందెడి [illegible] అతి [illegible] ఆయు
ధంబులను [illegible] కొందరి
నికొట్టి। అంగ [illegible] తెలిపెంచి తిర్య
రీతంబుగాను॥ [illegible] నన్ని వేగమునా । [illegible]
ళ్ళు మూర్ఛ [illegible] వాలరాక [illegible] వారివనిస్తు
[illegible] వారిని [illegible]
[illegible] బదులని [illegible] గలపికూర్చున్న
[illegible] పరములు [illegible] యంటగు
చు తాను [illegible] సుగ్రీవుపట్టిం
చినూటిగాబలికె॥ నెరవకుండగనాకు నరిగింపు వేగమున । నిన్నె [illegible]
ప్పించి [illegible] దపిను [illegible] తన్నిగము [illegible] అంగ
దపీనుడు హనుమంతుమొదలు॥ వనచరులందరును వనము [illegible]
ఎన్నిజెప్పినగాని మన్నించరుండ ॥ ఫలములను తేనియలు పడరాలగొట్టు
చును। మిక్కిలి వనమంతయును మిక్కుటంబుగను॥ [illegible] గావించి [illegible]
కుండంగ। మీరాదిమిక్కిలి మమ్ము మోదిరంధ్రను ॥ అపుడు సుగ్రీవుంపు ఆ
త్మలోపల నెరిగి। అవనిజను గనుగొనుచు నంగదుడు హనుమ। ఆనందమయుల
గుచు [illegible] వనమందు। [illegible] చున్నారు [illegible]॥ అట్లు
గాకుండినను అన్యులు మనవనము। ఘోర [illegible] చోద్యమునపైన॥
జానకిని హనుమంతు గానకుండిన యడల। అతిబుద్ధియుతులైన అంగదుడు
హనుమ॥ మున్ను దేవాసురులకన్నెత్తి మనవనము। జూడ లేకుండగ నేడు వన
చరులు॥ ఘోర [illegible] బలికి [illegible] దధిముఖుని। [illegible] బలికి [illegible]

ముతో డుతను। సీతను గనుగొనుచు ప్రీతితో హనుమంతు, వచ్చినందున వారి
వనములో జొచ్చి।ఏమి జేసినగాని హెచ్చుగా వారికి। చెల్లవలయుననుచును
కెప్పెదను నీకు॥అప్పుడు రాముండు అనుజుండు లక్ష్మణుడు।సుగ్రీవుగనుగొనుచు
మాటిగా నడుగ॥ జనక జను గనుగొనుచు హనుమంతుడిటువచ్చె। కార్యసఫలం
బాయె ఘనులార నేడు॥ఆమాటలాలించి ఆరామలక్ష్మణులు। మోదవారాసి
లో మునిగి తేలిరిగ॥అపుడు సుగ్రీవుండు హర్షంబుతో దుతెను।దధిముఖుని వీక్షిం
చి తగ నిటుల బలికె॥ చింతనీవొందకుము సంతోషమును బొందు।అంగదా దు
లుమనకు సఖిపుడై నట్టి। రాము కార్యంబులను రయముగా నెరవేర్చి।ఏ తెంచి
నందునను ఏమి జేసినను। వారు పూజ్యులు మనకు మారుబలుకగరాదు, శీఘ్రి
ముగ నిపుడు బోయి చేతులను మోడ్చి॥ సాష్టాంగములు జేసి సద్భావమున జూచి।
అత్యాదరముతోడ అంగదాదులను॥ క్షమియింపుడని వేడి జవముగా వార
లను। నేమకమ్మన్నట్టు నేర్పులలరంగ॥ దెలిపి వేగంబిటకు తెమ్మనుచు బలుకంగ।
దధిముఖుండే తెంచి తగినవిధములను॥ ఆదరింపుచు వేగ అందరినిబిలువంగ।
హర్షమానసులగుచు హనుమంతు మొదలు॥ వనచరులందరును ఘనులైన

హనుదాదులు రాముని యొద్దకు వెళ్ళుట.

।సుగ్రీవు।రామచంద్రునియును జలక్ష్మణేశ్వరుల॥ చూడ వేడుకతోడ చోద్యం
బుగా వారు। గగనంబునకు నెగసి కడు వింతగాను॥ గెంతులను వేయుచును
పంతంబు నార్చను। కేకచును కెవ్వుచును కేకలేయుచును॥ఆడుచును పాడు
చును అందందుల తరువులను। బెరుకుచును తన్నుచును గిరుల శృంగములు॥ది
క్కులన్నియు మిగుల పిక్కటిలు చందమున। కోలాహలధ్వనులు కోరిజేయు
చును॥ఆనందభరితమున వానరులందరును, వాలములు ద్రిప్పుచును వచ్చు
చుండంగ॥సుగ్రీవుడీక్షించి సురనుతుండైనట్టి।రామచంద్రునితోడ ప్రేమ
మీరంగ॥ అల్లగుగో వానరులు అతివజానకిజూచి। వచ్చినవార్తలను వడిగా
నుమనకు॥వినిపించుటకు వారు వేడుకలతో నిటకు।అరుదెంచు చున్నారు అతి
వేగముననును॥ అనిబలుకుచుండంగ వనచరులందరును। వచ్చి రాముని కెదుట
హెచ్చుగా నిలువ॥ ఆంజనేయుండపుడు హర్షంబుతో దుతెను। అందరి వనచ
రుల వాజ్ఞలను బొంది॥ రామసౌమిత్రులకు రాజుసుగ్రీవునకు। వందనంబు
లు జేసి వరభక్తితోను॥ కనుగొంటి జానకిని కన్నులారా నేను। క్షేమమామె
కనచట చెడుగేమి లేదు॥

సీత చందమును హనుమంతుడు జెప్పుట.

అన్ని వేళలయందు హారామ రామనుచు। వరదాతమాయొక్క స్మరణ

చేయుచును॥ ఎప్పుడుమీరాక కెదురుజూచుచునుండు, బాలచంద్రుని
వలెను చాలకృశించె॥ బాత్రిగాకనవాడి పుష్పమాలికబోలి॥ మేనెల్ల
గృశియించె మిగులనామెకును॥ చెక్కిటను చెయిజేర్చి చింతనొందుచునుం
డు॥ ఉపవాసములనుండి తపములను జేయు ॥ భూమిజామెకుశయ్య భూరి
దుఃఖముతోడ॥ దైత్యకాంతలనడుమ తెడబడుచునుండు॥ ఈచందమున
నున్న ఇంతిసీతను నేను॥ మీరుసుగ్రీవుతో తీరుగాచెలిమి॥ జేసినవైనంబు
వాసిగామీయొక్క॥ గుణచరిత్రంబులను గురుతుమీరంగ॥ ఆమెకునుమీ
యొక్క ఆనవాళ్ళన్నియును॥ చెప్పగాచెప్పగాచిట్టచివరకును॥ నన్నునమ్మి
నవెనుక నాచేతికిసతిమణి॥ దయతోడనొసగిన తమదుముద్రికను ॥ అందిం
చగాదాని అక్కునను జేర్చుకొని॥ అతివిచారమునొంద నంతలోనేను॥ మె
ల్లిగానోదార్చి మెండుబోధలు సేయ॥ అపుడు తెలివినిబొంది అమ్మసీతమ్మ॥
స్వామి శ్రీసుగ్రీవు సర్వకుశలంబడిగి॥ కొంకుమాటనువిప్పి రంగురన్నమాను॥
ఇదుగోనాచేతికిపు ఇచ్చినవిబలుకుచును॥ శ్రీరామచంద్రునికి చేతికందిచ్చె॥
కాంతులచేమిగుల ఘనముగావిలసిల్లు॥ రత్నంబుతోనచేతి రంగుగాబట్టి॥ తా
నునుతమ్ముండు తత్తరబడియేడ్వ॥ సుగ్రీవుమొదలైన శూరవనచరులు॥
శోధించియోదార్చి బుజ్జగించినపిదప॥ రాముండులక్ష్మణుడు సామంబుజే
సి॥ దుఃఖమునుదిగవిడచి దివ్యపురుషుండైన॥ శ్రీరామచంద్రుండు తీరుగా
బలికె॥ ఎటునేస్నేజూడ అటువేపువైదేహి॥ కన్నులకెల్లపుడు గానబడు
చుండు॥ వైదేహికనుగొనుట వట్టిమాటోనిజమో॥ సందేహమగుచుండు
సర్వదానాకు॥ ఎన్నడునాప్రియురాలు ఎడబాయకుండంగ॥ననుగూడియుం
డేటి ఘనురాలునేడు॥ ఇంతకాలమునుండి యేరీతినచటుండెనో॥ విరహాగ్ని
తోనాకు వింతయగుచుండు ॥ జనకజబాయంగ తనువుప్రాణములేల॥ గ
మకసుగ్రీవుండ కడుశీఘ్రముగను॥ నన్నామెసన్నిధికి తిన్నగాచేకొనుచు॥
దుఃఖములుబాపుమా దోషరహితుండ ॥ అనిరామచంద్రుండు అతివిచా
రమునొంద॥ హనుమంతుడోదార్చి అపుడిటులబలికె॥ అర్ణవంబునుదాటి
అతిబలాఢ్యుండైన॥ దశకంఠుబరిమార్చి త్వరగానుమనము॥ లోకంబుమె
చ్చంగ లోకమాతైనట్టి॥ సీతనుదేవలెను శ్రీరామచంద్ర॥ అనిబలికియార్ణ
వము తమదాటుచందమును॥ సీతవృత్తాంతమును ప్రీతితోడుతను॥ వినిపిం
పరాఘవులు వినిసంతసమునొంది॥ హాయేమినీబలము హనుమంతశూర॥

సంపూర్ణము.

ఆయుర్వేద వైద్యశాల

హెడ్ ఆఫీసు- కోరంగి,	బ్రాంచి ఆఫీసు- కాకినాడ,
గోదావరిజిల్లా, చెన్నపురి రాజధాని	జగన్నాథపురం, భాస్కరుపేట.

నారసింహ లేహ్యము	**లోహభస్మక సింధూరము**
41 తులములు రు 12-0-0	1½ తులం వరకు, రు 9-0-0.

ఈ యోగరాజములరెంటిని మా వైద్యశాల స్థాపించిన 1890వ సంవత్సరమునకు పూర్వము (ఇప్పటికి 40 సంవత్సరముల క్రిందటనే) మేము కనిపెట్టి [illegible]

[illegible]

[illegible]

ఈ (100) [illegible] రెండవ [illegible]

అడ్రసు - పొన్నమండ లక్ష్మణస్వామి

మార్చి 1921 సంవత్సరం

ప్రొప్రయిటర్, ఆయుర్వేద వైద్యశాల,
కోరంగి, గోదావరిజిల్లా. చెన్నపురి రాజధాని.

10821